# Prof.S.Kareemulla retirement felicitation

తేది:01.09.2018

ద్రావిడ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎద్యుకేషన్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న ఆచార్య ఎస్.కరీముల్లా శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారి ఛాంబర్‌లో ఆచార్య కరీముల్లాను పీఠాధిపతులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ.... ఆచార్య ఎస్.కరీముల్లా 11 సంవత్సరాలుగా వర్శిటీలోని క్రీడా విభాగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈయన ఆధ్వర్యంలో అనేక నేషనల్ టోర్నమెంట్‌లు ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు. ఈయన పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని కోరారు.

అనంతరం వర్శిటీ తరపున ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, పీఠాధిపతులు, విభాగాధిపతులు శాలువాలు, పూలమాలలతో ఆయన్ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



